# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 83 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 22- మార్చి- 2025


## హరీశ్ రావు 'బుద్ధిమాంద్యం' వ్యాఖ్యలపై శాసనసభలో దుమారం

- బుద్ధిమాంద్యం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్న భట్టి విక్రమార్క
- రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతానంటే వారించలేదన్న హరీశ్ రావు
- బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందన్న హరీశ్ రావు





హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. హరీశ్ రావు సభలో మాట్లాడుతూ 'బుద్ధిమాంద్యం' అని వ్యాఖ్యానించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందుకు హరీశ్ స్పందిస్తూ.. బుద్ధిమాంద్యం అనే పదం ఏమైనా తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు.

## నాబార్డ్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

★ స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు.

★ కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

★ నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు.




★ కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇవాళ(శుక్రవారం) నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## రేవంత్‌తో హరీష్‌రావు భేటీ ..




- కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసిందని హరీష్‌రావు చెప్పారు.
- సభలో బీఆర్ఎస్‌ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు.

## కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు!

- కర్ణాటక అసెంబ్లీలో 'హనీ ట్రాప్?' ఇష్యూ
- 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై 6 నెలలపాటు సస్పెన్షన్ వేటు
- అధ్యక్ష పీఠాన్ని కించపరిచినందుకేనని వెల్లడి!

కర్ణాటకలో 18 మంది ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు, అధ్యక్ష స్థానాన్ని కించ పరిచినందుకే వారిని సస్పెండ్ చేసినట్లు స్పీకర్ తెలిపారు.




**ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదు!**

మంత్రులు సహా అనేక మంది 'హనీ ట్రాప్'లో ఇరుక్కుపోవడం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే.

## ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నాం




- కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొన్నాయన్న కేంద్ర హోం మంత్రి
- యువత ఉద్యోగాలు చేసుకుంటోంది, సినిమా హాళ్లు నిండుతున్నాయని వ్యాఖ్య
- గత ప్రభుత్వాలు ఉగ్రవాదం పట్ల మెతకవైఖరిని అనుసరించాయని ఆరోపణ

ఢిల్లీ : నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కశ్మీర్‌లో ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు. రాజ్యసభలో ఆయన ప్రసంగిస్తూ, యువత ఉద్యోగాలు చేసుకుంటున్నారని,

## స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు.. మంత్రి నారాయణ కీలక ఆదేశాలు




- నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.
- మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని
- ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు.
- సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ

విశాఖపట్నం: భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో ఇవాళ(శుక్రవారం) మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు.

## ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి సొంతం ఎలాంటి అపవిత్రతకు చోటు లేదు: చంద్రబాబు

- తిరుమలలో మీడియా సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు
- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకన్న ఆలయం కట్టాలని నిర్ణయం
- దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని చంద్రబాబు
- వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపాడడమే లక్ష్యమని, తిరుమలలో హిందువులు మాత్రమే పని చేయాలని స్పష్టం
- వ్యక్తిగత ప్రయోజనాలకు చోటు లేదని స్పష్టంగా చెప్పినట్లు వెల్లడించారు.




తిరుమల : ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమల క్షేత్ర అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరితో సమీక్ష నిర్వహించిన సీఎం అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం

## తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగండ్ల వాన



★ పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన

★ పలు ప్రాంతాల్లో తడిసిన ధాన్యం

★ మామిడి తోటల్లో రాలిన పూత, కాయలు

హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. ఈ వర్షానికి పలు ప్రాంతాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. పలుచోట్ల మామిడి తోటల్లో పూత, పిందెలు నేలరాలాయి. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో భారీగా వడగండ్ల వాన కురిసింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగండ్ల వాన కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందే హెచ్చరించింది. రానున్న రోజుల్లో కూడా పలు జిల్లాల్లో వడగండ్ల వాన కురిసే అవకాశముంది. రేపు మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, శాఖ పేర్కొంది.


## హరీశ్ రావు 'బుద్ధిమాంద్యం' వ్యాఖ్యలపై శాసనసభలో దుమారం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టలూడదీసి కొడతా, బట్టలిప్పి ఊరేగిస్తానని మాట్లాడితే వారిని ఎందుకు వారించలేదని ఆయన స్పీకర్‌ను అడిగారు. తాను బుద్ధిమాంద్యం అంటే తప్పెలా అవుతుందని, దీనిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హరీశ్ రావు విజ్ఞులైతే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భట్టివిక్రమార్క సూచించారు. సభాపతితో వాదన సరికాదని ఆయన అన్నారు. హరీశ్ రావు స్పందిస్తూ, స్పీకర్ పట్ల తమకు గౌరవభావం ఉందని అన్నారు. స్పీకర్ అందరికీ పెద్దన్నలాంటి వారని, తమ ఆవేదనను స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

## ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నాం: అమిత్ షా

మొదటి పేజి తరువాయి




సినిమా హాళ్లు కూడా నిండుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రవాదం పట్ల మెతకవైఖరిని అనుసరించాయని ఆయన ఆరోపించారు. జమ్ము కశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలని, వాటి వల్ల 92 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే పాలనలో కశ్మీర్‌లో ఉగ్రవాద మరణాలు 70 శాతం తగ్గాయని తెలిపారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం – ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయన్నారు. యురి, పుల్వామా ఘటనలు జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే మెరుపు దాడులు, వైమానిక దాడులతో ఎన్డీయే ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టిగా బదులిచ్చిందని ఆయన అన్నారు. 2026 మార్చి 31 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదం విస్తరించకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

## నాబార్డ్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

మొదటి పేజి తరువాయి



మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కో–ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో–ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



## మహత్తర విజయం

ఎనిమిదిరోజుల అంతరిక్ష యాత్రకని వెళ్ళిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు తొమ్మిదినెలల తరువాత తిరిగివచ్చారు. అంతరిక్ష కేంద్రం నుంచి పదిహేడు గంటల ప్రయాణం తరువాత, వాళ్ళను భద్రంగా దాచుకున్న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ కాప్సుల్ ఫ్లోరిడా సముద్రజలాలను తాకి, కెరటాలమీద తేలుతున్న దృశ్యం చూసిన ప్రపంచజనం మనసులు ఆనందంతో పులకించిపోయాయి. వారి రాకను డాల్ఫిన్లు సైతం స్వాగతించాయంటూ సామాజిక మాధ్యమాలు మనసు పారేసుకున్నాయి. వారిద్దరూ చిక్కుకున్నారనో, తిరిగితేలేకపోయామనో అంటే నాసాకు మాచెడ్డ కోపం వస్తుంది కనుక, అనువైన కాలం కోసం ఇంతకాలం వేచివున్నట్టుగా దాని పరిభాషలోనే చెప్పుకోవాలి. మొన్నటివరకూ బైడెన్ అధ్యక్షుడుగా ఉండబట్టే వీరిద్దరూ అక్కడే ఉండిపోయారని, తాను రావడంతోనే వీరికీ కాలం కలిసొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అంటున్నారు. శాస్త్రవేత్తలిద్దరినీ కిందకు దించుతానని ప్రపంచానికి హామీ ఇచ్చి, స్పేస్ ఎక్స్ మస్క్‌కు బాధ్యత అప్పగించి, చెప్పింది చేసి చూపించానని ట్రంప్ చెప్పుకున్నారు. అధ్యక్షులవారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని మస్క్ మందహాసం చేశారు. మాకు శాస్త్రమే తెలుసు తప్ప ఈ రాజకీయాలు పట్టవని నాసా ప్రతినిధి ఓ మాటన్నారు. యాభైతొమ్మిదేళ్ళ వయసులో సునీతావిలియమ్స్ చేసిన సాహసాన్ని మనసారా మెచ్చిన ఆమె తల్లి కూడా అదే అంటున్నది. ఎవరు ఏమైనా అనవచ్చు కానీ, ఒక్కమాటలో చెప్పాలంటే ఇది సైన్స్ సాధించిన అద్భుత విజయం. యావత్ శాస్త్ర ప్రపంచం సంబరాలు చేసుకోవాల్సిన సందర్భం. అంతరిక్ష పరిశోధనలకు, ప్రయోగాలకు మరింత శక్తినీ, యుక్తినీ, సమధికోత్సాహాన్ని అందించిన ఘట్టం. తిరుగు ప్రయాణమవుతున్న తరుణంలో సునీత ఒక మాటన్నారు. అంతరిక్షం నుంచి చూస్తే భూగోళం మాత్రమే కనిపిస్తుంది, దేశాల మధ్య సరిహద్దులు కనబడవని. అంతరిక్ష కేంద్రంలో ఉంటూ, రోజుకు పదహారుసార్లు సూర్యోదయసూర్యాస్తమయాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఇటువంటి భావనలనేకం కలిగివుంటాయి. హద్దులన్నీ మనిషి సృష్టించుకున్నవేనని అనిపించివుంటుంది. బోయింగ్ క్రూకాప్సుల్ పనితీరు అంచనావేయడానికి వెళ్ళి, ఎనిమిది రోజుల్లో వెనక్కురావాల్సిన వాళ్ళు, 286రోజులు చిక్కుబడిపోయి కూడా చెదరకుండా ఉండటం సామాన్యమైన విషయం కాదు. పదినిముషాలు నిరీక్షించాల్సివచ్చినా, ఎవరికోసమో ఎదురుచూడాల్సివచ్చినా, రోడ్డుమీద చిక్కుబడిపోయినా మనిషి విసిగెత్తిపోతాడు. అనుకున్నది అనుకున్నట్టుగా జరగనప్పుడు, ఆశించినది వెంటనే దక్కనప్పుడు నీరుగారిపోతాడు, లేదంటే వీరంగం వేస్తాడు. అటువంటిది భారరహిత స్థితిలో, కాళ్ళు గట్టిగా సాగదీసుకోవడానికి వీల్లేని ఒక అగ్గిపెట్టెలాంటి గదిలో, నాలుగడుగులు వేసిరావడానికి కుదరని నిర్బంధంలో అంతకాలం మనుగడసాగించాలంటే దేహదారుఢ్యం ఒక్కటే చాలదు. మనోనిబ్బరంతో సమస్యను ఎదుర్కోవడానికి, ఊహలో కూడా లేని ఇబ్బందిని అధిగమించడానికి, ఆ నిర్బంధస్థితిని సదవకాశంగా మలుచుకోవడానికి, సమయాన్ని సద్వినియోగపరచడానికి ఎంతో కర్తవ్యనిష్ఠకావాలి. మనసు గాడితప్పకుండా, బుద్ధి తిరిగిపోకుండా నియంత్రణ, నిగ్రహం కావాలి. తమకు అప్పగించిన పనినేకాదు, అవాంతరాన్ని సైతం

# స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు.. మంత్రి నారాయణ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని అన్నారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### టౌన్ ప్లానింగ్‌పై చర్చ..

టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన




సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు.

### కీలక నిర్ణయాలు తీసుకున్నాం: కొణతాల రామకృష్ణ

వైజాగ్ అభివృద్ధిపై ఇవాళ జరిగిన సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు.

### పల్లా శ్రీనివాసరావు ఏమన్నారంటే..

భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

### వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లుగానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ప్లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# రేవంత్‌తో హరీష్‌రావు భేటీ ..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శుక్రవారం) అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీష్‌రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసిందని హరీష్‌రావు చెప్పారు.

### డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి క్లారిటీ లేదు..

కాంగ్రెస్, బీజేపీ పార్టీల 'బడే భాయ్.. చోటే భాయ్ బంధం' అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి బయటపెట్టారని అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వకపోయినా.. తన ప్రసంగంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పల్లెత్తు మాట అనలేదని అన్నారు.






కాంగ్రెస్, బీజేపీకి తాము సమాన దూరంగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ ప్రజల పక్షమని తెలిపారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి కాంగ్రెస్ కంటే.. సభలో బీఆర్ఎస్‌ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తాను మాట్లాడినంత గట్టిగా ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. తాను రేవంత్ బట్టలు విప్పితే.. మహేశ్వరరెడ్డి రేవంత్‌ను కవర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పిలిస్తే పోవటం లేదని డీఎంకే నేతల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెన్నైవెళ్తున్నారని తెలిపారు. దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మెదట మాట్లాడిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఓ స్టాండ్ లేదు... క్లారిటీ లేదని హరీష్‌రావు విమర్శించారు.

# ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి సొంతం - ఎలాంటి అపవిత్రతకు చోటు లేదు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రులు కూడా ముందుకొస్తే ఆలయ నిర్మాణాలు చేపడతామన్నారు. హిందువులు ఎక్కువ ఉండే విదేశాల్లో కూడా ఆలయాలను నిర్మించే ఆలోచన ఉందన్నారు. ఏడుకొండలను ఆనుకొని గతంలో ముంతాజ్ హెూటల్?కు ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తున్నామన్నారు. ముంతాజ్ హెూటల్‌కు 20 ఎకరాలు కేటాయించారని, 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు కేటాయింపులను రద్దు చేశామన్నారు. ఏడుకొండలను ఆనుకొని వాణిజ్యపరమైన అంశాలను అనుమతించమన్న సీఎం, అపవిత్రం చేసే కార్యక్రమాలు ఎక్కడా ఉండకూడదన్నారు. వెజిటేరియన్ మాత్రమే పెడతామని వారు ముందుకొచ్చారని, అయితే ఏడుకొండలను ఆనుకొని ఎక్కడా అనుమతి లేదని చెప్పామని, దానిని వారు అంగీకరించారని సీఎం తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటు లేదని స్పష్టంగా చెప్పినట్లు వెల్లడించారు. వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. గత 5 సంవత్సరాలలో ఎన్నో దారుణాలు జరిగాయన్నారు. తిరుమల ప్రక్షాళన చేపడతామన్న మాట ప్రకారం చర్యలు తీసుకున్నామన్నారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి సొంతం: తిరుమలకు రోజూ ఎంతోమంది భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది వితరణ ఇస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. భక్తులకు ప్రసాదాలు వడ్డిస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిదన్న చంద్రబాబు, సమాజహితం కోసం అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాలకు వస్తూ తిరుపతి స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి సొంతమని స్పష్టం చేశారు. మాధవసేవ పేరుతో కొత్త కార్యక్రమం: తాను ఎప్పుడూ ప్రజాహితం కోసమే పని చేస్తానని చెప్పారు. తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని



చెప్పానని, చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపాడడమే లక్ష్యమని, తిరుమలలో హిందువులు మాత్రమే పని చేయాలని స్పష్టం చేశారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలిచ్చామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువ ఉన్నచోట్ల ఆలయాలు నిర్మిస్తామన్న సీఎం, శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరణ: మరోవైపు మీడియా సమావేశం అనంతరం పద్మావతి అతిథిగృహం నుంచి బయల్దేరుతూ ప్రజలను చూసి సీఎం చంద్రబాబు ఆగారు. వాహనం నుంచి దిగి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యారు.

# కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు!

మొదటి పేజి తరువాయి

ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ, స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. బీజేపీ నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై, దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని, చట్టప్రకారం దోషులకు తప్పకుండా శిక్ష పడుతుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపిస్తామని హెూంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ, అసెంబ్లీలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. రాష్ట్రానికి చెందిన అనేక మంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంత వరకు కనీసం 48 మంది ఇందులో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయని



అన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదని స్పష్టం చేశారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు కూడా వీరిలో ఉన్నారని స్పష్టం చేశారు. అంతకు ముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ, ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది వీటిని వాడుకుంటున్నారని చెప్పారు.

# విపణిలోకి స్కోడా కైలాక్ ఎస్‌యూవీ

ప్రారంభ ధర రూ.7.89 లక్షలు



ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా స్కోడా..కైలాక్ మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ కారు ప్రారంభ ధర రూ.7.89 లక్షలుగా నిర్ణయించింది. 1.0 టీఎస్ఐ ఇంజిన్‌తో తయారైన ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 19.68 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. క్లాసిక్, సిగ్నిచర్, సిగ్నిచర్‌ం, ప్రిస్టేజ్ వంటి నాలుగు రకాల్లో లభించనున్న ఈ కారుకు 5 స్టార్ రేటింగ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 25 బలమైన భద్రత ఫీచర్లు ఉన్నాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రా జనెబా తెలిపారు. కేవలం 10.5 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 188 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ కారుపై మూడేండ్లు లేదా లక్ష కిలోమీటర్ల వ్యారెంటీ సదుపాయాన్ని కల్పిస్తున్నది.

# ట్రంప్ ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ పరస్పర సుంకాల సమరానికి కాలుదువ్వుతున్నట్టు సంకేతాలు రావడంతో మదుపరులు ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోగా.. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ రెండూ పెద్ద ఎత్తున క్షీణించాయి. సెన్సెక్స్ 824.29 పాయింట్లు లేదా 1.08 శాతం కోల్పోయి 76వేల స్థాయికి కింద 75,366.17 వద్ద ముగియగా, నిఫ్టీ 263.05 పాయింట్లు లేదా 1.14 శాతం పడిపోయి 23వేల స్థాయికి దిగువన 22,829.15 వద్ద స్థిరపడింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి ఈ స్థాయిల్లోకి సూచీలు క్షీణించడం ఇదే తొలిసారైనైట్టైంది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 922.87, నిఫ్టీ 305.30 పాయింట్లు పతనమయ్యాయి.

**9.28 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

ఈ ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,28,229.09 కోట్లు హరించుకుపోయింది. చివరకు రూ.4,10,23,624.90 కోట్ల వద్ద ఆగింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 3.51 శాతం, మిడ్‌క్యాప్ 2.68 శాతం మేర నష్టపోయాయి. ఐటీ, టెక్నాలజీ, మెటల్, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, చమురు-గ్యాస్ షేర్లు 3.31 శాతం నుంచి 2.41 శాతం వరకు నష్టపోయాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది మొదలు బీఎస్ఈలో ఇన్వెస్టర్ల సంపద 32 లక్షల కోట్లకుపైగా కరిగిపోయింది.

# ప్రాథమిక అంశాలపై నివేదికల సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో నిర్వహించనున్న కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య అంశాల నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్

**టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.**

శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని విభాగాల జిల్లా అధి కారులతో సమావేశం నిర్వహించిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ప్రగతి, ప్రధాన సమస్యలను సీఎంకు వివరించేందుకు అవసరమైన సమా చారాన్ని సిద్ధం చేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో పంచాయతీ, మున్సి పల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయ, మత్స్య, గృహ, విద్య, వైద్యారోగ్య , పరిశ్రమలు, డి ఆర్ డి ఏ, లీడ్ బ్యాంక్, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖ, సేవా రంగాల శాఖలు తదితర శాఖల పరంగా నిర్వహించాల్సిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ విజయ్ కుమార్, పీ డి నరసయ్య, ఏపీఎంఐపిపిడి సుదర్శన్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, ఫారెస్ట్ శాఖ చక్రపాణి, ఎల్ డి ఎం రమణ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ మల్లికార్జునప్ప, పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, టూరిజం ప్రతాప్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సంస్థాగత సమావేశం




పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి పార్టీ సంస్థాగత సమావేశం నిర్వహించారు ఈ సమావేశం శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీ గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ శ్రీ బిట్రా శివ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా ఎలా ముందుకు తీసుకెళ్లాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ లాభం 4,104 కోట్లు

ప్రభుత్వరంగ ఆర్థిక సేవల సంస్థ కెనరా బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,104 కోట్ల స్టాండలోన్ నికర లాభాన్ని గడించింది. ఆదాయం పుంజుకోవడం, నిరర్థక ఆస్తులు తగ్గిపోవడంతో అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,656 కోట్ల లాభంతో పోలిస్తే 12.25 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.32,334 కోట్ల నుంచి రూ.36,114 కోట్లకు ఎగబాకినిట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. స్థూల నిరర్థక ఆస్తుల విలువ 4.39 శాతం నుంచి 3.34 శాతానికి దిగొచ్చాయని,

# హొటళ్లల్లో ప్లాస్టిక్ కవర్లు నిషేదించండి ..ఎంపిడిఓ

గోరంట్ల : హొటళ్లలో ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని ఎంపిడిపి నాగేంద్ర కుమార్ సారధ్యంలో పట్టణంలోని హొటళ్లు నిర్వాహకులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది అధికారులు హొటళ్లను పరిశీలించి ఎక్కడ ప్లాస్టిక్ కవర్ల. పర్సల్ కోసం వడవద్దు అంటూ హొత్తళ్ళు యాజమాన్యంకు హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ అడ్డోదూ అంటూ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు వారు తెలిపారు గోరంట్ల గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్రతి హొటల్లోనూ ఇడ్లీ తయారీలో కానీ పంపిణీలో కానీ ప్యాకింగ్ లో కానీ ప్లాస్టిక్ ను వాడకూడదని అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసు ప్లేటు మరియు కవర్లను ప్రొహిబిషన్ చెయ్యడం జరిగిందని అందులో భాగంగా హొటల్స్ నిర్వహకులు కిరాణా షాపులు హొల్సేల్ అంగళ్లను చిన్నచిన్న వీధి వ్యాపారులను మరియు టీ స్టాల్ అంగళ్లను మరియు కిరాణా షాప్ చికెన్ షాప్ ల మీద టార్గెట్ చేస్తూ ప్రతి షాపు దగ్గరికి వెళ్లి సోమవారం నుంచి ప్లాస్టిక్ నిషేధంపై మేము చేపట్టబోతున్న కచ్చితంగా హొటల్స్ వారైతే రేపటినుండి ప్లాస్టిక్ ఎటువంటి పరిస్థితులను వాడకూడదు. సోమవారం నుండి అమ్మకూడదు వినియోగించకూడదని అందరికీ గట్టిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ప్రతి షాపుకు 5000 రూపాయలు మొదటి జరిమానాగ రెండవ జరిమానంగా 10,000 రూపాయలను విధించడం జరుగుతుంది అని అందరికీ తెలియజేయడం జరిగినది మరి సోమవారం నుండి స్పెషల్ తనిఖీ చేస్తామని వారు హెచ్చరించారు కార్యక్రమాన్ని కంటిన్యూషన్ గా వారం



రోజులపాటు సచివాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో నిర్వహించబోతున్నాము.. షాప్ ల వారీగా వీధి వారిగా సచివాల సిబ్బందికి మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి షాపులను మరియు. హొటళ్లు వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని నేటి నుండి ఆటోలో కంటిన్యూషన్ గా మైక్ ద్వారా ప్రచారం కూడా చేయబోతున్నట్లు అధికారులు తెలిపారు

# బీమాకు పన్ను సుస్తీ.. ఈసారి బడ్జెట్‌లోనైనా ఊరట లభించేనా?

## ఆరోగ్య బీమా, ఔషధాలపై పన్నుల భారం తగ్గించాలన్న డిమాండ్లు




ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాలు ఈసారి బడ్జెట్‌పై భారీ అంచనాల్నే పెట్టుకున్నాయి. సగటు మనిషి సైతం ఖరీదెక్కిన వైద్య చికిత్సల నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నాడు. ఈ క్రమంలోనే రాబోయే బడ్జెట్‌లో ఔషధాలపై పన్నులను తగ్గించాలని, ఆరోగ్య బీమాపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించి పడుతున్న భారాన్ని కట్టడి చేయాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ చాలామందికి ఆరోగ్య బీమా లేదన్న విషయాన్ని ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ కూడా గుర్తుచేస్తున్నది. పన్నులకు కోత పెడితే అందరికీ సులువుగా బీమా ప్రయోజనాలు అందుతాయంటున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. నిర్మలా సీతారామన్‌కు ఇది ఎనిమిదో బడ్జెట్ కానుండగా, వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారుకు రెండోది. అయితే గత ఏడాది ఎన్నికల నేపథ్యంలో ఈ దఫాకు ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కానున్నది.

**ప్రోత్సాహకాలివ్వాలి...**

ప్రజారోగ్య సదుపాయాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రైవేట్ రంగానికి ఇతర ప్రోత్సాహకాలను అందిస్తే సామాన్యులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు దక్కుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరో గ్య సంరక్షణ సేవలపై ఇన్‌పుట్ జీఎస్టీని తగ్గించాలంటున్నారు. ప్రీమియంలతో పోల్చితే వాటి క్లెయింల విలువ ఎక్కువని, కాబట్టి బీమా ఇండస్ట్రీకి ప్రోత్సాహకాలు లభిస్తే బాగుంటుందని చెప్తున్నారు.

**సెక్షన్ 80డీ...**



ఐటీ చట్టంలోని సెక్షన్ 80డీ కింద ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ ఆరోగ్య బీమా కొనుగోలుపై 25,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. ఒకవేళ ట్యాక్స్‌పేయర్ వయసు 60 ఏండ్లు దాటితే ఇది రూ.50,000గా ఉన్నది. అలాగే తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాకూ మరో రూ.25,000 వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వారి వయసు 60 ఏండ్లు దాటితే ఈ ప్రయోజనం రూ.50,000. మొత్తంగా ఆరోగ్య బీమాలకు ఏటా చేసే చెల్లింపుల్లో గరిష్ఠంగా లక్ష రూపాయలదాకా పన్ను మినహాయింపులు తీసుకోవచ్చు. అయితే ద్రవ్యోల్బణం దృష్ట్యా ఎక్కువ ప్రయోజనాలున్న సమగ్ర పాలసీలనే ఇప్పుడు తీసుకోవాల్సి వస్తున్నది. వాటి ప్రీమియంలూ ఎక్కువే. అందుకే ఈసారి బడ్జెట్‌లో ఈ పన్ను మినహాయింపులను ఇంకా పెంచాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాగా, సెక్షన్ 80డీడీ కింద ట్యాక్స్‌పేయర్స్ తమపై ఆధారపడిన దివ్యాంగుల వైద్య చికిత్సకు చేసే చెల్లింపులకుగాను ఏటా రూ.1.25 లక్షలదాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వ్యక్తిగత వైద్య చికిత్స ఖర్చులకూ సెక్షన్ 80డీడీబీ కింద లక్ష రూపాయల వరకు క్లెయిం చేసుకోవచ్చు.

**ఎస్బీఐ నివేదిక..**

ఇక టర్మ్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ, పన్నుల మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లు 5, 12 శాతం మించకుండా నిర్ణయం రావచ్చని తెలుస్తున్నది. ప్రస్తుతం 18 శాతం పడుతున్నది. కాగా, 'టర్మ్/పూర్తి జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ లేదా ఎలాంటి పన్నులు ఉండరాదు' అని ఎస్బీఐ తమ రిపోర్ట్‌లో పేర్కొన్నది. ఎన్‌పీఎస్‌కు వీలుగా పాత/కొత్త పన్ను విధానాల్లో జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రత్యేకంగా పన్ను మినహాయింపు రూ.25,000, 50,000 ఉండాలంటున్నది. ఇదే క్రమంలో ఏపీవై, పీఎం-ఎస్‌వైఎం, పీఎం-కేఎంవై, ఎన్‌పీఎస్-ట్రేడర్లు వంటి అన్ని ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీములను ఒకే గొడుగు కిందకు తీసుకురావచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి.

**పాత పన్ను విధానానికి స్వస్తి?**

ప్రస్తుతం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు పాత, కొత్త పన్ను విధానాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఐదేండ్ల కిందట

# ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, : ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. 29-11-24 తేదీ నుండి 21.3.25 వరకు ఫారం-6 స్వీకరించబడిన దరఖాస్తులు 3676, ఫారం-7 నందు 1193 దరఖాస్తుల స్వీకరించబడినది, ఫారం-8 నందు 6938 దరఖాస్తుల స్వీకరించబడినది. జిల్లాలో ఈ తేదీ నాటికి 14,12,177 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 7,01,586 మంది ఓటర్లు, స్త్రీలు 7,10,527 మంది ఓటర్లు ట్రాన్స్ జెండర్ 64 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1576 మొత్తం పోలింగ్ స్టేషన్లో సంఖ్య ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఓటర్ల జాబితా ,స్వచ్ఛకరణ, మార్పులు, చేర్పులు తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ప్రతిపాదనలువంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్



శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తుమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నుంచి అన్ని నియోజకవర్గాల్లో బుత్ స్థాయి అధికారులు(బీ.ఎల్.ఓ)నియమించి, త్వరలో అందరికీ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశంలో డీఆర్వో విజయ సారధి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్ , టిడిపి పార్టీ ప్రతినిధులు . అంజనప్ప, శ్రీనివాసులు, వెంకట నాయుడు, జనసేన అబ్దుల్ ఖాదర్, బిజెపి షేక్ ఓబులేష్, సిపిఎం, అంజి, బీఎస్పీ ఏ సుబ్బరాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి రంగారెడ్డి ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు 13 మంది ఆప్సెంట్



తుగ్గలి :- పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మూడవ రోజు 13 మంది విద్యార్థులు ఆప్సెంట్ అయ్యారని మండల విధ్యాధికారులు మాలతి, రమావేంకటేశ్వర్లు గౌడ్ లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం లొ 190 మంది విద్యార్థినీవిద్యార్థులకు గాను 185 మంది హాజరై 5 మంది విద్యార్థులు ఆప్సెంట్ అయ్యారని , నోవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రం లొ 96 మంది రెగ్యులర్ విద్యార్థినీవిద్యార్థులకు గాను 94 మంది విద్యార్థులు హాజరై ఇద్దరు ఆప్సెంట్ అయ్యారని , ఆర్యస్ పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలొ 167 మంది రెగ్యులర్ విద్యార్థినీవిద్యార్థులకు గాను 163 మంది విద్యార్థులు హాజరై 4 మంది విద్యార్థులు ఆప్సెంట్ అయ్యారని ,

**జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో**

164 మంది రెగ్యులర్ విద్యార్థినీవిద్యార్థులకు గాను 162 మంది హాజరై ఇద్దరు ఆప్సెంట్ అయ్యారని , వారు తెలిపారు. మొత్తం 617 మంది విద్యార్థినీవిద్యార్థులకు గాను 605 మంది విద్యార్థినీవిద్యార్థులు హాజరై, 13 మంది విద్యార్థినీవిద్యార్థులు ఆప్సెంట్ అయ్యారని వారు తెలిపారు. మద్దికేర మండలంలొ :- మండలకేంద్రమైన మద్దికేర బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ 222 మంది, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ 180 మంది విద్యార్థినీవిద్యార్థులలొ ఒకరు ఆప్సెంట్ అయ్యారని మండల విధ్యాధికారి రంగస్వామి తెలిపారు. విద్యార్థినీవిద్యార్థులు హాల్ టికెట్, పరీక్షలు వ్రాయడానికి అవసరమైన సమాగ్రితొ సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని, ఎలాంటి ఒత్తిడికీ గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని వారు తెలిపారు.

# శ్రీసిటీలో 'ఓజెఐ ఇండియా' ప్యాకేజింగ్ పరిశ్రమ ప్రారంభం






శ్రీసిటీ, : అట్ట పెట్టెలు, ఇతర ప్యాకేజింగ్ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఓజెఐ గ్రూప్ అనుబంధ సంస్థ ఓజెఐ ఇండియా ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన పరిశ్రమకు శుక్రవారం శ్రీసిటీలో ప్రారంభోత్సవం జరిగింది. కంపెనీ కస్టమర్లు, సరఫరాదారులు, ఇతర ప్రతినిధుల సమక్షంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహషి, ఓజీ హెూల్డింగ్స్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ గ్రూప్ సీఈఓ హిరోయుకి ఇసోనో, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఓజీ ఇండియా ప్యాకేజింగ్ సీఈఓ యోషియుకి కురహషి లాంఛనంగా రిబ్బన్ కత్తరించి కంపెనీని ప్రారంభించారు. దేశంలో ఇది 5వ ప్లాంట్ కాగా, దక్షిణ భారతదేశంలో అతి పెద్దది. ఈ సందర్భంగా హిరోయుకి ఇసోనో మాట్లాడుతూ, ఓజెఐ సంస్థ ప్రపంచవ్యాప్త వృద్ధి ప్రణాళికలో భారతదేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సుస్థిరత, ఆవిష్కరణల ద్వారా నిర్మించిన ఈ శ్రీసిటీ ప్లాంట్, దక్షిణ భారతదేశ ప్యాకేజింగ్ అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ప్లాంట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడంలో శ్రీసిటీ సహకారాన్ని ఆయన అభినందించారు. యోషియుకి కురహషి మాట్లాడుతూ భారత్ లో ఓజీ ప్రయాణాన్ని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. గ్రూప్ విస్తరణ జపాన్-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మునియో తకాహషి వ్యాఖ్యానించారు. ప్రాంతీయ వృద్ధిని ప్రోత్సహిస్తూ ప్యాకేజింగ్ రంగంలో తనదైన ముద్ర వేస్తున్న కంపెనీ సామర్థ్యాన్ని ప్రశంసించారు. భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ టౌన్‌షిప్ హెూదాతో పాటు భారత్-జపాన్ వ్యాపార సంబంధాల మెరుగుకు కృషి చేస్తోందని శ్రీసిటీని కొనియాడారు. భారత ప్రధాని వ్యాఖ్యలను ఉటంకిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ తయారీ హబ్‌గా మార్చడంలో శ్రీసిటీ కీలకంగా మారిందని పేర్కొన్నారు. ఓజెఐ ఇండియా బృందాన్ని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. ఓజెఐ ప్లాంట్ ఏర్పాటు శ్రీసిటీలో అభివృద్ధి చెందిన బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ప్రతిబింబిస్తుందని చెప్పారు. నూతన పరిశ్రమతో ఇక్కడ సరఫరా గొలుసు సామర్థ్యం మెరుగుపడుతుందని, ఇతర పరిశ్రమల ప్యాకేజింగ్ అవసరాలు తీరుతాయన్నారు. శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబంలో మరో ప్రముఖ సంస్థ చేరడం పట్ల గర్విస్తున్నాము అన్నారు. శ్రీసిటీలో 43 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటైన అత్యాధునిక ఓజీ ఇండియా ప్లాంట్, 100 మిలియన్ల వార్షిక సామర్థ్యంతో అట్ట పెట్టెలు, ఇతర ఉపకరణాలు తయారు చేస్తుంది.

# ఎస్సీ కాలనీ మైనార్టీ కాలనీ చాకలి పేట మధ్యలో అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి- సిపిఎం




కర్నూలు జిల్లా రాయలసీమ న్యూస ఎమ్మిగనూరులోశుక్రవారం ఉదయం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా ఎస్సీ కాలనీ మైనార్టీ కాలనీ చాకలి పేట మధ్యలో అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలిని కోరారు, సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, ఎస్సి కాలనీ శాఖా కార్యదర్శి సురేష్ వారు మాట్లాడుతూ ప్రజలకు అనుగుణంగా అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ కాలనీలో రోడ్లు వేయకపోవడం అవమానకరంగా ఉంది అన్నారు, ఆర్.సి.యం చర్చి నుండి పెద్ద కమేలి వరకు రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి, ఆర్.సి.యం చర్చి నుండి కబరస్థాన్ గేటు వరకు రోడ్డు గుంతల మయంగా ఉంది. ఈ రోడ్డు నిర్మాణం విషయంలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు ఒకరి పైన ఒకరు నెపం నెట్టుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. బాబు జగ్జీవన్ రావు కాలినీలో చివరనా రోడ్డు వేయాలిని, దళితులు, మైనార్టీలు, పేదలు నివసించే ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడతామని ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా సిపిఎం పార్టీ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పులి రాజు, రాముడు, రమేష్, సుభాన్, పరమేష్, కాలినివాసులు పాల్గొన్నారు...

# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

**(జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)**



నంద్యాల, : తీవ్ర వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.

**(వడదెబ్బ లక్షణాలు)**

తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపు రంగుగల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి. తలకు టోపి పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగవలెను. ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును. వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా తుడువవలెను. ఐస్ వాటర్ బట్టను నుంచి శరీరం అంతా తుడువవలెను. శరీర ఉష్ణోగ్రత 101 - డిగ్రీస్ కంటే లోపు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి మరియు ఫ్యాన్ కింద ఉంచాలి. వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి.ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసముగాని, కొబ్బరి నీరు లేదా చల్లని నీరు త్రాగాలి.తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే జీదగ్గరలో వున్న డాక్టరు గారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును.ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి సూర్య కిరణాలకు, వేడి గాలికి గురి కాకుడదు, వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు. వేసవికాలంలో నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. తలకు టోపీ లేక రుమాలు లేకుండా సూర్యకాంతిలో తిరగరాదు. వడదెబకు గురి అయిన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు. దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు. మధ్యాహ్నం తరువాత (అనగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కాలంలో) ఆరుబయట ఎక్కువ శారీరిక శ్రమతో కూడిన పని చేయరాదు. ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థములు మరియు తేనె తీసుకొన కూడదు. శీతలపానీయములు మరియు మంచు ముక్కలు వంటివి తీసుకొంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జిల్లా

# ఎన్నికల ముందు గ్రామ వార్డు వాలంటీర్స్ కు హామీలు ఇప్పుడు నిర్లక్ష్యం!!!!

**వాలంటీర్ల భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం హామీలు మరిచిన కూటమి నేతలు**



ఎమ్మిగనూరు :"ఏపీ ప్రభుత్వ వైఖరి వల్ల వాలంటీర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల ముందు మేము ఇచ్చిన సేవలకు గౌరవం ఇచ్చినట్టు మాట్లాడిన కూటమి నేతలు, ఇప్పుడు మమ్మల్ని పూర్తిగా విస్మరించారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు నిరుద్యోగంగా మారి తమ కుటుంబాలను పోషించలేక నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికీ వాలంటీర్ వ్యవస్థపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరం," అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ వాలంటీర్ అధ్యక్షుడు యస్.కె. బాబులాల్ గారు మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సమక్షంలో ఆయన మాట్లాడుతూ, "ఎన్నికల ముందు కూటమి నేతలు వాలంటీర్లకు గౌరవ వేతనం రూ.10,000కి పెంచుతామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం వాలంటీర్ వ్యవస్థనే లేదని చెబుతున్నారు. మేము గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు అహర్నిశలు శ్రమించాం. 2024 సెప్టెంబర్‌లో వచ్చిన వరదల సమయంలో అత్యవసరంగా జీవోను తీసుకొచ్చి

# ఏ బి సి వర్గీకరణ సాధించినందుకు ఘనంగా ఎమ్మార్పీఎస్ సంబరాలు.

**(ఎస్సీ వర్గీకరణ బిల్లుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. ఇటు అసెంబ్లీలో అటు శాసన మండలిలో బిల్లుకు ఆమోదం లభించింది. మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమీషన్ నివేదికకు ఏపీ అసెంబ్లీ, శాసనమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. ఈ శుభ సందర్భంగా )**







ఆత్మకూరు : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పాత బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మొట్టమొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి మంత్రివర్గానికి శాసనసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు భాషపోగుల దరగయ్య, మదనపల్లి బుజ్జి, కాటేపోగు నాగయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ వనమాల నాగేంద్ర లు మాట్లాడుతూ.. ఏ బి సి వర్గీకరణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని అన్నారు.గతంలో నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేయడంతో 22,500 మంది మాదిగలు ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించటం సంతోషంగా ఉందని అన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా ఏ బి సి వర్గీకరణ సాధించామని మందకృష్ణ మాదిగ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలితాలను భావి భవిష్యత్ తరాలు ఉపయోగించుకొని రాజకీయ సామాజిక ఆర్థిక అభివృద్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు దేవ సహాయం, ముంతన్న, మండల కో కన్వీనర్ బాలరాజు, ప్రవీణ్ కుమార్,షాబోలు రామరావు,టౌన్ అధ్యక్షులు నాని, గౌరవ అధ్యక్షులు శ్యామ్,శివరాం, వి.సురేష్, నాగశేషులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



పీలేరు : పీలేరు నియోజకవర్గం కలికిరి పట్టణంలో మదనపల్లి జాతీయ రహదారిఇందిరమ్మ కాలనీ ఎదురుగా ధరణి హెూటల్ దగ్గర శనివారం ఉదయం తొమ్మిది గంటలకు కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణ, ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పులిసత్యనారాయణ రెడ్డి శుక్రవారం రాయలసీమ న్యూస్ తో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సహకారం ఐకమత్యంతో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్లు, విద్యార్థులకు చదువులు సహకారం అందిస్తామని వృద్ధాశ్రమ ఏర్పాటు చేయాలని సంకల్పించామని, కలికిరి పట్టణంలో సభ్యులు దాతల సహకారంతో సైరా నరసింహారెడ్డి, యోగి వేమన విగ్రహ ఏర్పాట్లు చేయాలని సభ్యులు నిర్ణయించారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాలకు మించిన తృప్తి ఎందులోనూ ఉండదని మానవసేవే మాధవసేవ అని ప్రతి జీవిలోనే భగవంతుని చూస్తే మానవ జీవితం ధన్యమని. మనిషి జీవితం భగవంతుడు ఇచ్చిన వరమని దాన్ని ఇక్కడే సార్థకం చేసుకోవాలని. ప్రతి ఒక్కరు నిస్వార్థంగా సేవ మార్గం ఎంచుకోవాలని హృదయాలను పవిత్రం చేసుకోవాలని తన మనసులోని మాటను వ్యక్తపరిచారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట





విడపనకల్లు మండలం : హావలి గ్రామంలోని సుంకలమ్మ దేవి ప్రతిష్ట కళసారోహణ ధ్వజస్తంభ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు శుక్రవారం ఉదయం నుండి విగ్రహ ప్రతిష్ట రుద్రాభిషేకం కుంకుమార్చన గోపుర కలశ సారోహణ ధ్వజస్తంభ ప్రతిష్ట మంగళహారతి పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అర్చకులు రుద్రయ్య స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలు హావలిగి గ్రామ ప్రజలు తమ ఇంటి ఆడపడుచులకు వడిబియ్యం వేసి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు

# ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..

**కస్టమర్లు తనఖా పెట్టిన గోల్డ్ అమ్ముకుంటున్న సిబ్బంది**






ఎమ్మిగనూరు టౌన్ : శివ సర్కిల్ నందుగల ముత్తుట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ బంగారంపై రుణాలు ఇస్తామని ప్రకటనలతో ఊదరగొట్టి కస్టమర్లకు అత్యంత వేగంగా రుణాలు అందిస్తామని ప్రజలను నమ్మించి అమాయకమైన ప్రజల దగ్గర నుండి బంగారం కుదవ పెట్టుకొని రుణాలు అందించి మూడు నెలలు కంతు చెల్లించకపోతే మీ బంగారం వేలం పాటలో పోయిందని కస్టమర్లకు చెప్పడం కోస మెరుపు కస్టమర్లు మాకు సమాచారం ఇవ్వలేదని అడిగితే మీకు ఫోన్ చేశాము ఫోన్ స్విచ్ ఆఫ్ ఉంది అని బ్యాంకు సిబ్బంది చెబుతున్నట్లు వినికిడి ఒక బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఒక నెల కంతు సరిగా చెల్లించకపోతే అధీక వడ్డీ వేస్తున్నట్లు సమాచారం చాలామంది బాధితులు బ్యాంకు సిబ్బంది మోసాలకు బలై ఎవరికి చెప్పుకోవాలో తెలియక కన్నీటితో గుమ్మున వెళ్ళిపోతున్నారు మరి కొంతమంది బాధితులు బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తే మీరు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి మా బ్యాంకు రూల్స్ ఇంతే లేకపోతే రీజినల్ మేనేజర్ ను అడగండి అని బ్యాంకు యాజమాన్యం పొంతనలేని సమాధానం చెబుతున్నట్లు బాధితులు తెలిపారు ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు

# 21,25,673 రూపాయలు ఆదాయం :- ఈఓ రెబ్బా వీరయ్య



మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత పెరవలి శ్రీరంగనాథస్వామి 2025 వార్షిక బ్రహ్మోత్సవాలలో 21,25,673 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత పెరవలి శ్రీరంగనాథస్వామి ఆలయ ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కర్నూలు నుండి పర్యవేక్షణాధికారి గా విచ్చేసిన వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామపెద్దల సమక్షంలో శ్రీరంగనాథస్వామి సేవాసమితి పెరవలి, శ్రీ భ్రమరాంభిక సేవాసమితి ఆదోని సేవకుల ద్వారా హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టామన్నారు. శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత పెరవలి శ్రీరంగనాథస్వామి వార్ల శాశ్విత హుండీలలో ( ఐదు నెలలు కాలం ) భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలు లెక్కించగా 7,25,691 రూపాయలు, బ్రహ్మోత్సవాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలు లెక్కించగా 7,88,248 రూపాయలు, సేవా టికెట్ల విక్రయాల ద్వారా 2,55,405 రూపాయలు, శ్రీభూదేవి రాజ్యలక్ష్మి శ్రీరంగనాథస్వామి వార్ల కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు సమర్పించిన చదివింపులు



**3,56,329 రూపాయలు వెరసి**

21,25,673 రూపాయలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కోమందూరి రంగనాథాచార్యులు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పెరవలి శాఖ అసిస్టెంట్ మేనేజర్ హరినాథ్, క్యాషియర్లు వెంకటపతి, సుహాసిని, ఆలయ సిబ్బంది రఘు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్దికేర ఏయస్ఐ ఫణిరాజు పోలీసులతొ గట్టి బందొబస్తు నిర్వహించారు.

## 42వ జాతీయ రహదారిపై

## రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం ముందస్తు చర్యలు .





విడపనకల్లు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై -42) ఉన్న రెండు బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గుంతకల్లు డిఎస్పి ఏ. శ్రీనివాస్ ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ సూచనల మేరకు ఎస్.ఐ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో మాళాపురం వద్దనున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రెండు సోలార్ బేస్డ్ కెమెరాలను బిగించారు. అదేవిధంగా... విడపనకల్లు నుండి రాష్ట్ర సరిహద్దు మధ్యలో ఉన్న ఇంకొక బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రంబుల్ స్ట్రిప్స్ మరియు క్యాట్ ఐ లను ఏర్పాటు చేశారు.

## నాటు సారా నిర్మూలన దుష్పలితాలపై అవగాహన సదస్సు

### ఎక్సైజ్ సీఐ లలితాదేవి



ఆలూరు , : ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం కైరుప్పల, బిలేకల్, కారుమంచి గ్రామాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాటు సారా నిర్మూలనే అధ్యయంగా నవోదయం 2.0 భాగంగా నాటు సారా నిర్మూలన గురించి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామ పెద్దలు ప్రజలు స్పృహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు సీఐ లలితాదేవి ఎస్సై నవీన్ బాబు సిబ్బంది రంగమ్మూర్తి, విజయ్, భీమేష్ పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యను

## తీర్చాలని సర్పంచులు వినతి



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం హెళగుంద మండలం ఎంపీడీఓ కార్యలయం నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శి లు, ఆదోని ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ పద్మజ, డి ఈ మల్లికార్జునయ్యకు మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచులు వినతి పత్రం అందజేశారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి మాట్లాడుతూ మండలం అన్ని గ్రామాల్లో తాగు నీరు లేక ప్రజలకు చాలా ఇబ్బంది గా ఉందన్నారు. కొన్ని గ్రామల్లో వాటర్ ట్యాంక్లు లేవన్నారు . చిన్నహ్యాట, బిజీ హళ్లి, ఎల్లార్తి గ్రామలకు హెళగుంద నుంచి పైపు లైను వేసి ప్రజలకు తాగు నీరు అందించాలని కోరారు. సమ్మత గేరి స్టోరేజి తక్కవగా ఉండడం వల్ల కొన్ని గ్రామాలు కు సరిగా నీరు రావడం లేదన్నారు. వేసవి కాలం ప్రారంభం కావడం తొ ప్రజలకు తాగు నీరు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు హేషన్ బాషా, గురుపాదమ్మా, మౌలావాలి సర్పంచ్ తనయులు గిరి మల్ల, పంపపతి తదితులు పాల్గొన్నారు.

## కీ.శే పప్పూరి రామాచార్యులు 53వ వర్ధంతి.

### రాయలసీమ విద్యార్థి ఉద్యమ యువ నాయకులు



కర్నూలు : కర్నూల్ పట్టణంలోని అశోక స్టడీ సర్కిల్లో నిరుద్యోగుల సమక్షంలో కీర్తిశేషులు పప్పూరి రామాచార్యులు 53 వర్ధంతి కార్యక్రమంను రాయలసీమ విద్యార్థి ఉద్యమ యువ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఉద్యమ యువ నాయకులు రాయలసీమ విద్యార్థి సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్, రాయలసీమ యువ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రంగముని నాయుడు, బంజారా గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు చంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం సృష్టికర్త పినాకిని పత్రిక వ్యవస్థాపకుల్లో ఒకరని పినాకిని పత్రికలో విభేదాలు రావడంతో శ్రీ సాధన పత్రిక వ్యవస్థాపించి ట్యాగ్ లైన్ గా వాయిస్ ఆఫ్ ద రాయలసీమని రాయలసీమ పేరును ప్రచారం చేశారని అన్నారు.స్వాతంత్ర సమరయోధుడని సహాయ నిరాకరణోద్యమం,క్విట్ ఇండియా ఉద్యమం పాల్గొన్నారు అని అదేవిధంగా అనంతపురం తొలి గ్రంథాలయ అధ్యక్షుడు కొనసాగారని అన్నారు.ముఖ్యంగా 1937 నవంబర్ 16 శ్రీబాగ్ ఒప్పందంలో ముఖ్యుడన్నారు రాయలసీమకు నీళ్ల నిధులు నియామకాలు కావాలని పోరాటం చేసిన యోధుడి ఆర్స్ కళాశాలలో 1917 లో డిగ్రీ చదువుతూ వదరబోతు కరపత్రాలు రాసి విద్యార్థులను రాయలసీమ కరువును రూపుమాపే విధంగా చైతన్యపరిచే వాడని అన్నారు. కీ.శే పప్పూరి రామాచార్యుల ఆశయాలు రాయలసీమ హక్కుల కోసం పోరాడతామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి ఉద్యమ యువ నాయకులు మరియు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## వివిధ రకాల ప్రభుత్వ సర్వేలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో రాధా రాణి...!!

### సచివాలయాలతో పాటు సర్వే పనితీరు పరిశీలన...!!

### నియమ నిబంధనల ప్రకారం సర్వే పూర్తి చేయాలి...!!

### ఎంపీడీవో రాధా రాణి



కెవిబి పురం : రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 10 రకాలైన వివిధ సర్వేలు కేవీబీ మండలంలో నిర్విరామంగా కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధారాణి సర్వే పని తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంజూరు సూరమాల రాజుల కండ్రిగ కోవనూరు రాయపాడు కలతూరు తదితర సచివాలయ పనితీరులను పరిశీల చేశారు రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది సర్వేను సకాలంలో నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో బాధ్యతగతంగా





పనిచేయకపోయినా సమయపాలన పాటించకపోయినా ప్రజలకు అందుబాటులో లేకపోయినా సర్వే టార్గెట్ పూర్తి చేయకపోయినా శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలి ...!!

### దడాల సుబ్బారావు

### ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

### రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు.

కేవీబీ పురం : రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం శ్రీకాళహస్తి లోని సుందరయ్య భవన్లో జరిగింది ఈ



సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు సాగు భూములు పంపిణీ చేయాలని, పట్టాలు ఇవ్వాలని, పేదలకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, పక్కా ఇళ్లకు ఒక్క ఇంటికి5 లక్షలు చెల్లించి ఇంటి నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. సాగులో ఉన్న





ప్రజలకు పట్టాలు ఇవ్వాలని, ఫ్రీ హెూల్డ్ భూములలో జరిగిన అక్రమాలను బయటపెట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ప్రయోగించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంద వాసి నాగరాజు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

### నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండాల సుబ్బారావు ప్రకటించారు. శ్రీకాళహస్తిలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా తలారి బాలకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులుగా, కే గురవమ్మ, ఎన్ రమణయ్య,వందవాసి నాగరాజు జిల్లా కార్యదర్శిగా ముత్యాలయ్య రాజగోపాల్ రామచంద్రారెడ్డి కార్యవర్గ సభ్యులుగా సుబ్బమ్మ, నారాయణ, శంకరయ్య,తిరుపాలు, సుబ్బయ్య, కత్తి గురవయ్య బాల గురవయ్య వెంకటయ్య కృష్ణయ్య రమణయ్య శ్రీనివాసులు హరి అముదా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సుబ్బారావు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, జనార్ధన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పనిచేస్తామని తెలిపారు పేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు వచ్చాక పోరాటాలను జిల్లాలో వదులు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని సందర్భంగా వారు తెలిపారు

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

### - ఆరెఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్

కర్నూలు :, : దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ పాలనకుల నిరంకుశ రాక్షస పాలనకు చరమగీతం పాడడానికి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఓరి కొయ్యాలని చిరునవ్వుతో ముద్దాడిన అమరవీరుల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్ అన్నారు సోనీయా నర్సింగ్ కళాశాలలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శివ, సీనియర్ పాత్రికేయులు ఈనాడు లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేస్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఆనాడు వందేమాతరం నినాదాన్ని ఇస్తే బ్రిటిష్ దొరలు భారతీయులలో తుపాకీ తుట్ల తోటి కాల్చి చంపుతున్న రోజులో నా దేహం మొక్కలైనా నా దేశాన్ని కాపాడుకుంటానని బ్రిటిష్ దొరలకు ఎదురొడ్డి పోరాడిన భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు పార్లమెంటులో బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా కరపత్రాలు చల్లి ఇంక్విలాబ్ జిందాబాద్, తెల్లదొరలను దేశం నుండి తరిమి కొడదాం, వందేమాతరం అని నినదించిన వీరుల వర్ధంతి జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయనే డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని ఆయనే డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే




మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.... నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ సింగ్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రబోధించి సూక్తిగా నిలిచి "ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ యువజనుల గుండెల్లో నిలిచిందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం కృషిచేస్తున్నదన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతి ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు,డ్రగ్స్, మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చెడుతుందని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

# సంజన్న హత్య కేసులో 5 మంది ముద్దాయిలు అరెస్టు .

### హత్య కేసుకు ఉపయోగించిన ఆయుధాలు,

### కార్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం .

### రౌడీ షీటర్ల పై నిఘా పెంచాం.

### రెండు కుటుంబాల మద్య గొడవలే ఈ హత్యకు కారణం.

### - కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




కర్నూలు క్రైమ్ , : కర్నూలు పట్టణంలో ఈనెల 14వ తేదీ శరీన్ నగర్ లో జరిగిన కాశపోగు సంజన్న హత్య కేసులో ఐదుగురు నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రెండు కుటుంబాల మధ్య తరచూ ఘర్షణలు జరిగాయన్నారు. హత్య కేసులోని నిందితులను ప్రాథమికంగా అరెస్ట్ చేశాం,మిగితా ఆధారాలు సేకరించి ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు.

ప్రతి ఆదివారం క్రైమ్ హిస్టరీ ఉన్న వారిని పోలీసు స్టేషన్లకు పిలిపించి విచారిస్తున్నామన్నారు.

### రౌడీ షీటర్ల పై నిఘా పెంచామన్నారు.

14 తేదీన రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో కర్నూల్ టౌన్ శరీన్ నగర్ , అల్లి పీర వీర స్వామి భజన మందిరంలో భజన ముగించుకొని బయటకు వస్తున్న కాశపోగు సంజన్న( వయస్సు, 60 సంవత్సరాలు, .రాజన్న) పై అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ వడ్డే ఆంజనేయులు అతని కుమారులు, అనుచరులు మరియు మరి కొంతమంది కత్తులు, పిడిబాకులు, కోడవాళ్ళతో దాడి చేసి చంపినారు.కాశపోగు సంజన్న ( 30 వ వార్డు కార్పోరేటర్ జయరాముడు యొక్క తండ్రి) తెలుగు దేశం పార్టీ నాయకుడు. జయరాముడు ఫిర్యాదు పై కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 95/ 2025 నందు వడ్డే ఆంజనేయులు ఏ ఆంజి అతని



ముగ్గురు కుమారులు, అతని భార్య మరియు కొంతమంది పై మరి కొంతమందిపై దాడి హత్య మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారిగా మహిళా పిఎస్ డిఎస్పి కె. శ్రీనివాస చారి కి అప్పగించడమైనది. దర్యాప్తులో సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించుకొని, ముద్దాయిల కదలికలు మరియు వారు వాడిన వాహనాలను సీసీటీవీ ల ద్వారా కనుగొని, ఈ దినము అనగా 21.తేదిన కాదాంబరి టౌన్ షిప్ వద్ద నిర్జన ప్రదేశంలో వడ్డే ఆంజనేయులు అతని ముగ్గురు కొడుకులు వడ్డే శివ కుమార్ వడ్డే తులసి రేవంత్ వారి అనుచరుడు మాల అశోక్(30) లను అరెస్టు చేయడమైనది, వీరందరిది కర్నూలు టౌన్, శరీన్ నగర్. వారి వద్ద నుండి హత్యకు వాడిన వేట కొడవళ్ళు, పిడిబాకు, రక్తపు మరకలు గల బట్టలు, సెల్ ఫోన్లు, కర్రలు హత్యా సమయంలో వాడిన కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిలను సత్వరముగా కోర్టు ముందు హాజరు పరిచి, విచారణ వేగవంతం చేసి కఠినముగా శిక్ష పడేటట్లు చేయవలెనని జిల్లా ఎస్పీ .విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. పై హత్యకు వడ్డే ఆంజనేయులు మరియు మృతుడు సంజన కుటుంబ సభ్యులు మధ్య ఉన్న వారి పాత కక్షలు, వార్డులో ఆధిపత్య పోరు కారణమైనట్లుగా దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు. పై కేసులో చాకచక్యంతో వేగంగా కేసును చేధించి త్వరగా ముద్దాయిలను అరెస్టు చేసిన దర్యాప్తు అధికారి డిఎస్పీ మహిళా పోలీస్ స్టేషన్ . కె.శ్రీనివాసచారి ని, కర్నూల్ ఎస్డిపిఒ , జె. బాబు ప్రసాద్ ని మరియు కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్, కర్నూల్ 3 టౌన్ సిఐ శేషయ్య, కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, కర్నూల్ తాలూకా యుపిఎస్ సీఐ శ్రీధర్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు సైబర్ సెల్ సీఐ ఎస్ వేణుగోపాల్ తో పాటు ఎస్. ఐ లను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు

---

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

### - తూర్పాటి మనోహర్



కర్నూలు :, : 20 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్లో ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని గుర్తించి,ఎస్సీ హెూదా పునరుద్దీకరణకై క్యాబినెట్,అసెంబ్లీలో ఆమోదించిన కూటమి ప్రభుత్వానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్ సి ఎస్ సి లో కూడా ప్రక్రియను వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యే లోపు పూర్తి చేయాలని కోరారు. జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మందకృష్ణ మాదిగ కి, వైద్య శాఖ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ కి , నారా లోకేష్ కి, సాంఘిక సంక్షేమ శాఖ మినిస్టర్ డొల్ల బాల వీరాంజనేయ స్వామి కి, నందాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కి, జయ నాగేశ్వర్ రెడ్డి కి మొదలగువారు మా జాతికి సహకరించిన ప్రతి ఒక్కరికి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు. త్వరలో మా జాతికి చట్ట సవరణ జరిగి న్యాయం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి గోకారి, బాధిక సుంకన్న, సిరివాటి రంగస్వామి, కొండ్ర ఎల్లప్ప , డొక్క ఎల్లప్ప, ఈబూది సుంకన్న, నారాయణ, ఎక్కువ సంఖ్యలో మహిళా సంఘాలు, కుల పెద్దలు, యువకులు, నాయకులు పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు

## 40 గంటల శిక్షణ కార్యక్రమము

కర్నూలు , : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు 17-03-2025 నుండి 21-03-2025 వరకు కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయ భవనం లో జరిగిన శిక్షణ కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి/ జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కభర్ది గారు హాజరయ్యారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు (భావన %ఁ% మధ్యవర్తిత్వం యొక్క సాంకేతికతలు) మధ్యవర్తిత్వంలను యే విధంగా చేయాలి అని న్యాయవాదులకు అవగాహన కల్పించమన్నారు. కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్ మరియు జ్యోతి గోపినాథన్ గారు న్యాయమధ్యవర్తిత్యం పై వాదులకు శిక్షణ ఇచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కభర్ది మరియు సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి గారు మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరండి

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రోడ్డు మరియు కదిరి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు

నంబరు ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలు స్వాధీనం... నంబరు ప్లేట్లు అమర్చుకుని తీసుకెళ్లాలని సూచనలు చేసిన పోలీసులు



అనంతపురం క్రైం : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్ లోనూ మరియు ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుతోటపల్లి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. హరహదారుల గుండా వచ్చి వెళ్లే టూ వీలర్లు, ఫోర్ వీలర్లను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నంబర్ ప్లేట్లు అమర్చుకొని తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వాహనదారులతో డిఎస్పి మాట్లాడారు. ప్రతి టూ వీలర్ వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ కు స్వస్తి పలకాలన్నారు. అతివేగంగా ప్రయాణించడం కూడా ప్రమాదకరమైనదేనని సూచించారు.అంతేకాకుండా. ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరంగా రోడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ తో పాటు అనంతపురం రూరల్ సిఐ ఎస్ఐలు శేఖర్, హేమంత్ కుమార్, రాంబాబు, విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు

## ఈనెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలి

ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ కార్యక్రమంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కె.పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు.అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈనెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో తాను పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ జరగాలన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం రోజు డిమాండ్ ఇచ్చి పనులు కేటాయింపు చేసుకుని శనివారం ప్రతి గ్రామపంచాయతీలోనూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఫారంఫండ్స్ గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాలో 9,000 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 6,864 ఫారంఫండ్స్ మంజూరు కావడం జరిగగా, ప్రతి పంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ గ్రౌండ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మెటీరియల్ ఖర్చుకు సంబంధించి రూ.186.41 కోట్ల లక్ష్యానికి గాను, రూ.194.55 కోట్లు ఖర్చు జరగగా, 104 శాతం ఇప్పటివరకు ఉపయోగించుకోవడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికిపైగా చేరుకోవడం జరిగిందన్నారు. పశువుల షెడ్లు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా నెలాఖరులోపు పూర్తి చేయాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీం భాష, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ పట్టాలు సృష్టించిన కేటుగాళ్లను అరెస్టు చేయాలి.

-ప్లంబర్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో కొంతమంది

కేటుగాళ్లు దౌర్జనంగా భూ కబ్జా చేస్తున్న వారిని అరెస్టు చేయాలి.

-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు.



ధర్మవరం : ప్లంబర్ కార్మికులకు ప్రభుత్వము ఇచ్చిన భూమిలో కొంతమంది ఆక్రమణదారులు దౌర్జన్యంగా భూ కబ్జా చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు ఒకటవ పోలీస్ స్టేషన్ పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ... ధర్మవరం పట్టణంలోని సర్వేనెంబర్ 650-2 లో ప్రభుత్వం ప్లంబర్స్ కు కేటాయించింది అని, కానీ భూమి విలువ రేటు పెరగడంతో కొంతమంది పూర్తిగా ప్లంబర్స్ కార్మికులకు చెందకుండా అన్యాక్రాంతం చేయాలని ఒక్కొక్కరి పేరు మీద పది, పన్నెండు పట్టాలు సృష్టించి ప్లంబర్స్ కార్మికులకు మట్టి కొట్టే పరిస్థితి తీసుకొచ్చారు అని మండిపడ్డారు.అనేక సంవత్సరాలుగా ప్లంబర్ కార్మికుల సొంత ఇంటి కలను దూరం చేస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా ప్లంబర్స్ కార్మికుల భూమి లో కబ్జాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని సీఐను కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్ కార్మిక సంఘం అధ్యక్షు,కార్యదర్శి లక్ష్మీనారాయణ ,గోవిందరాజులు తోపాటు తాజు, ఆంజనేయులు, భాష, రామసుబ్బయ్య,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పరిటాల కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యే సునీతతో పాటు ఇతర కుటుంబసభ్యుల ప్రత్యేక పూజలు

పున్నమి ఘాట్ నుంచి బోట్ లో విహారం

భవాని ఐల్యాండ్ ద్వీపాన్ని సందర్శించిన పరిటాల కుటుంబ సభ్యులు



విజయవాడ :రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు శుక్రవారం రోజు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన, పిల్లలతో పాటు, సోదరునితో కలిసి ఎమ్మెల్యే సునీత దుర్గమ్మ ఆలయానికి వెళ్లారు. ఆలయ



అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కుటుంబానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అర్చకులు వారికి ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత తన కుటుంబసభ్యులతో కలిసి పున్నమి ఘాట్ నుంచి బోట్ ప్రయాణం చేశారు. తన మనవడు, మనవరాలితో ఎమ్మెల్యే సునీత ఎంతో సందడిగా గడిపారు. భవాని ఐల్యాండ్ ద్వీపాన్ని



సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ శుక్రవారం రోజు దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు మా కుటుంబంతో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. భవాని ద్వీపాన్ని సందర్శించేందుకు బోటులో వెళ్లడం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతోందని ఆమె అన్నారు

# ప్రసంగంలో మామకు తగ్గ కోడలు ఈ యువ ఎమ్మెల్యే.

ప్రజల సమస్యలను నిత్యం అసెంబ్లీ లో వినిపించడంలో దిట్ట ....

15 రోజులు సాగిన శాసనసభ సమావేశాల్లో 15 ప్రశ్నలను ప్రస్తావించిన ఎమ్మెల్యే

మామ పల్లె రఘునాథ్ రెడ్డి కి మిన్నగా అసెంబ్లీలో మాటల్లోనే కాకుండా క్రీడల్లో ప్రతిభ చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

అటు అసెంబ్లీలో అద్భుత ప్రసంగం...

ఇటు క్రీడల్లో అద్భుతంగా రాణింపు

ఏక్కడ చూసినా హాట్ టాపిక్ గా మారిన పుట్టపర్తి ఎమ్మెల్యే

పుట్టపర్తి యువ ఎమ్మెల్యే పల్లె సింధూర ను ప్రశంసించిన రాజకీయప్రముఖులు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు ,

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.

15 రోజులు సాగిన శాసనసభ సమావేశాల నేపథ్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కథనం..





పుట్టపర్తి : మామకు తగ్గ కోడలు అనిపించుకున్నారు ఈ యువ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలపై అను నిత్యం అసెంబ్లీలో తన ప్రసంగంతో వినిపిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే పల్లె సింధూర అత్యంత సక్సెస్ అయ్యారు. ఫిబ్రవరి 24న ప్రారంభమైన శాసనసభ సమావేశాలు మార్చి 20 వరకు కొనసాగాయి .సుమారు 15 రోజులపాటు కొనసాగిన ఈ శాసనసభ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుమారు 15 ప్రశ్నలను వివిధ రకాల నియోజవర్గ సమస్యలపై నే కాకుండా ఇతర ఎంతో ముఖ్యమైన సమస్యలను కూడా అసెంబ్లీలో ప్రస్తావించారు. తన వాక్చాతుర్యంతో ఎంతో మధురమైన గొంతుకతో నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో అందరినీ అబ్బురు పరిచారు. మహా రాజకీయ ఉద్దండులను కూడా ఆశ్చర్యపరిచారు. అసెంబ్లీలోనే కాకుండా శాసనసభ్యులకు మూడు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించి ప్రముఖుల ప్రశంసలందుకున్నారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.గతంలో నల్లమాడ, ఆ తర్వాత ఏర్పాటు అయిన పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో ఎవరు కూడా ఈ విధంగా అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవు. అయితే ఈ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దీటుగా కొంత వరకు ఆమె మామ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రభుత్వ విప్ గా ,ఎమ్మెల్సీ గా , మంత్రిగా ,ప్రభుత్వ చీఫ్ విప్ గా పనిచేసిన కాలంలో నియోజకవర్గ సమస్యలపైన ,ఇతర సమస్యలపై అసెంబ్లీలో పెద్ద గళం వినిపించేవారు. ఆ తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎవరు ఈ స్థాయిలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కొంత వెనుకబడి ఉన్నారని కూడా చెప్పవచ్చు. ప్రస్తుతం అసెంబ్లీలో నిత్యం ప్రజల సమస్యలపై గళం విప్పుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన మామకు తగ్గ కోడలు దొరికిందని పుట్టపర్తి నియోజకవర్గంలోనే కాకుండా ఎక్కడ చూసినా ప్రజల్లో ఇది హాట్ టాపిక్ చర్చ గా మారింది. పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో తన మాటలతోనే కాకుండా శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం నిర్వహించిన మూడు రోజుల క్రీడా పోటీల్లో కూడా తన అద్భుత ఆటతీరుతో అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.ఎంతో ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికి హంగు అర్భటాలకు ఏ మాత్రం వెళ్లకుండా సాధారణ జీవితం గడిపారు పల్లె సింధూర రెడ్డి కుటుంబం . పల్లె సింధూర తండ్రి శంకర్ రెడ్డి కేరళా డిజిపిగా పనిచేసినప్పటికి అన్ని హెూదాలు పక్కన బెట్టి ఇవి ఏ మాత్రం పట్టించుకోకుండా చదువులోనూ రాణిస్తూ పల్లె సింధూర రెడ్డి గోల్డ్ మెడల్ సాధించి జీవితంలో అక్కడ సక్సెస్ అయ్యారు. వివాహ జీవితంలో కూడా అందుకు తగ్గట్టుగా కోట్ల ఆస్తికి అధిపతి ,14 విద్యా సంస్థలను స్థాపించి అటు విద్యావేత్త ,ఇటు రాజకీయ వేత్త అయిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఏకైక సంతానమైన అమెరికాలో ఉద్యోగం లో స్థిరపడిన పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో పల్లె సింధూర రెడ్డి వివాహం మధుర ఘట్టంగా నిలిచింది. ఇక ఇక్కడి నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజలతో మమేకమై పాలనలోనే కాకుండా అన్ని రంగాల్లో తన వంతు రాణిస్తూ రాణిస్తున్నారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. 15 రోజులపాటు సాగిన శాసనసభ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుమారు 15 అత్యంత ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమే కాకుండా శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం మూడు రోజులు నిర్వహించిన క్రీడా పోటీల్లో కూడా అత్యంత ప్రతిభను కనబరిచి విజయం సాధించారు. మామ పల్లె రఘునాథ్ రెడ్డి కి తగ్గ కోడలు అని నిరూపించుకున్నావ్ అని స్వయంగా రాజకీయ ప్రముఖులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశంసలు అందుకున్నారు.

### అందుకు ముఖ్య కారణాలు చాలా ఉన్నాయని చెప్పుకోవచ్చు.

అసెంబ్లీలో యువ ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన మరుక్షణం నుంచి తన పదునైన మాటలతో తియ్యటి గొంతుకతో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లారు ఫిబ్రవరి 24న అసెంబ్లీ ప్రారంభముగా 28న బడ్జెట్ ప్రవేశపెట్టారు. మార్చి 3న జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజలకు అనుకూలంగా ప్రజా రంజాక బడ్జెట్ ఎంతో అద్భుతంగా ఉందని ప్రసంగించారు. అదే రోజు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్చ్ 5న పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులు రెండు రిజర్వాయర్లు నీళ్లు ఎప్పుడు ఇస్తారు ? ఆ పనులు ఎప్పటీ నుంచి ప్రారంభిస్తారో అసెంబ్లీలో ప్రస్తావించారు. అదే రోజు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారితో ఎమ్మెల్యేలకు నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి చేయాలని సర్వీసులు నడపాలని ప్రత్యేకంగా కోరారు అదేవిధంగా ఒక పట్నం డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు అంతేకాకుండా పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి నారా లోకేష్ గారిని ప్రత్యేకంగా కోరారు.



మార్చ్ 6న : రాష్ట్రంలో అతి ప్రధాన సమస్య వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మార్చ్ 7: న బీసీ సంక్షేమ వస్తి గృహాల్లో మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు .బుక్కపట్నం జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహ నిర్మాణం కోసం రూ.3కోట్లు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ కి బీసీ నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా జిల్లా కేంద్రంలో ఉచిత శిక్షణ ఇప్పించాలని అసెంబ్లీలో కోరారు.

మార్చ్ 10: నూతనంగా ఏర్పాటైన సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంతో పాటు శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించారు.

మార్చ్ :11

నాడు నేడు కింద అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాలను తిరిగి ప్రారంభించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే.

మార్చ్ 11:

అదేవిధంగా 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ ఎప్పుడు చేస్తారు రైతులకు పరిహారం ఎప్పట్లోగా చెల్లిస్తారు. చెరువులకు నీళ్లు ఇవ్వడానికి డిస్ట్రిబ్యూటరీ సెక్షన్ ఏర్పాటుకు డిపిఆర్ తయారు చేశారా అని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే.

మార్చ్ 11: పుట్టపర్తి నియోజకవర్గంలో కాకుండా సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా శాశ్వత అంగన్వాడి భవనాలను ప్రభుత్వం సకాలంలో నిర్మించాలని అసెంబ్లీ ద్వారా ప్రస్తావించిన ఎమ్మెల్యే.

మార్చ్ 12

ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన రైతులకు 10 ఎకరాల వరకు సబ్సిడీ వర్తించేలా ప్రత్యేక జీవో ఇవ్వాలని, అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 100% రాయితీతో డ్రిప్పు స్ప్రింకర్లు మిగతా రైతులకు 90 శాతం రాయితీతో అందించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించారు.

మార్చ్ 13:

పుట్టపర్తి మున్సిపాలిటీలో అర్ధాంతరంగా ఆగిపోయిన టిడ్కో ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే. వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన 8 64 గృహాలను తిరిగి నిర్మించేలా ప్రభుత్వం రీటెండర్లు పిలవాలని గట్టిగా ప్రస్తావించిన ఎమ్మెల్యే.

మార్చ్ :18

ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే అవకాశాలు ఉన్నాయా అదేవిధంగా పార్ట్ టైం టీచర్స్ కు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చే అవకాశం ఉందా అంతేకాకుండా ఈ పాఠశాలలో పనిచేస్తున్న వారికి 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పదవీ విరమణ వయస్సు పెంచే అవకాశం ఏమైనా ఉందా అని అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మార్చ్ 18 : విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శాసనసభ్యులకు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మహిళా ఎమ్మెల్యేలు టీం లో పల్లె సింధూర రెడ్డి సభ్యురాలుగా ఉన్న జట్టు విజయం సాధించారు.ఆ తర్వాత పురుషుల జట్టు కెప్టెన్ గా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు మహిళల జట్టు కెప్టెన్ గా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జట్టు టగ్ ఆఫ్ వార్ పోటీలో కూడా మహిళ ఎమ్మెల్యేల జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో సభ్యురాలైన పల్లె సింధూర రెడ్డి జట్టు విజయం సాధించారు.

మార్చ్ 19బి ఇందిరాగాంధీ స్టేడియంలో తోపాటు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సింగిల్ మరియు ఉమెన్ డబుల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పల్లె సింధూర రెడ్డి విజయం సాధించారు. త్రో బాల్ మరియు షటిల్ , వీల్ చైర్ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచి టైటిల్ సాధించారు.

మార్చ్ :20

ఏపీలో 2003 నియామక నోటిఫికేషన్ ద్వారా ఆ తర్వాత ఉద్యోగాలు పొందిన 11,000 మంది టీచర్లు ప్రభుత్వ పోలీస్ కానిస్టేబుల్ ,ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

మార్చ్ :20 విజయవాడ ఏ వన్ కన్వర్షన్ హాల్లో శాసనసభ్యులు ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,స్పీకర్ అయ్యన్నపాత్రుడు ,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఎమ్మెల్యేలకు విజేత కప్పులను మెమెంటో లను అందజేసి అభినందించారు.

## శక్తి మొబైల్ యాప్ ... ఆపద వేళల్లో మహిళలకు సేఫ్

మహిళలు ఈ శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి

జిల్లా ఎస్పీ పి.జగదీష్




అనంతపురం క్రైం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్న శక్తి మొబైల్ యాప్ ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఆపద సమయాలలో మహిళలకు ఈ యాప్ కుటుంబ సభ్యుల్లా ఎంతో సహాయపడుతుందన్నారు. ఆపద వేళల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు... వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను,ఫ్యామిలికౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాప్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ అన్నారు.ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారాన్ని అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేస్తే వారున్న లొకేషను, 10 సెకన్ల ఆడియో, వీడియోలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని...తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏదైనా తమకు ఎదురైన సమస్యలుపై ఫిర్యాదు చేయాలనుకుంటే పోలీసు స్టేషన్ కే వెళ్లాల్సిన అవసరం లేదని... ఈ యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు సకాలంలో పోలీసు సేవలు అందుతాయన్నారు.శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వేస్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన చేస్తున్నారన్నారు.

## పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురంలోని మారుతీనగర్ మూడవ క్రాస్ లో ఉన్న గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



అనంతపురం, : పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. శుక్రవారం మారుతీ నగర్ మూడవ క్రాస్ లో ఉన్న గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏ మరియు బి పదవ తరగతి పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేసిన బల్లలు (డెస్కులు) చాలా చిన్నవిగా ఉన్నాయని, వాటిని మార్చాలని, అలాగే వెలుతురు సరిగా లేని రూములలో లైట్లు వేయాలని, పరీక్షలు నిర్వహించే ముందు విద్యాశాఖ అధికారులు ప్రతి పరీక్ష కేంద్రాలలోని వసతులను పరిశీలించాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై వెంటనే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో 135 పరీక్ష కేంద్రాలలో ఈరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 31,009 గాను 30,213 మంది హాజరు కావడం జరిగిందని, 796 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రైవేట్ 30 మంది విద్యార్థు లకుగాను 16 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 14 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 810 మంది గైర్హాజర్ కావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు గాను 135 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 30 సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను, 1,410 ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈరోజు జిల్లా కలెక్టర్ 1 కేంద్రాన్ని, జిల్లాస్థాయి పరిశీలకులు 6 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 1 కేంద్రాన్ని, అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ 1 కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ 37 కేంద్రాలను, మొత్తం 46 పరీక్షా కేంద్రాలను సందర్శన / తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఒత్తిడిలకు లోనుకాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు. జిల్లాలోని 135 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విపణిలోకి స్కోడా కైలాక్ ఎస్‌యూవీ

ప్రారంభ ధర రూ.7.89 లక్షలు



ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా స్కోడా..కైలాక్ మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ కారు ప్రారంభ ధర రూ.7.89 లక్షలుగా నిర్ణయించింది. 1.0 టీఎస్‌ఐ ఇంజిన్‌తో తయారైన ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 19.68 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. క్లాసిక్, సిగ్నిచర్, సిగ్నిచర్ం, ప్రిస్టేజ్ వంటి నాలుగు రకాల్లో లభించనున్న ఈ కారుకు 5 స్టార్ రేటింగ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 25 బలమైన భద్రత ఫీచర్లు ఉన్నాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రా జనేబా తెలిపారు. కేవలం 10.5 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 188 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ కారుపై మూడేండ్లు లేదా లక్ష కిలోమీటర్ల వ్యారెంటీ సదుపాయాన్ని కల్పిస్తున్నది.

# ట్రంప్ ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ పరస్పర సుంకాల సమరానికి కాలుదువ్వుతున్నట్టు సంకేతాలు రావడంతో మదుపరులు ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోగా.. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ రెండూ పెద్ద ఎత్తున క్షీణించాయి. సెన్సెక్స్ 824.29 పాయింట్లు లేదా 1.08 శాతం కోల్పోయి 76వేల స్థాయికి కింద 75,366.17 వద్ద ముగియగా, నిఫ్టీ 263.05 పాయింట్లు లేదా 1.14 శాతం పడిపోయి 23వేల స్థాయికి దిగువన 22,829.15 వద్ద స్థిరపడింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి ఈ స్థాయిల్లోకి సూచీలు క్షీణించడం ఇదే తొలిసారైనైట్టైంది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 922.87, నిఫ్టీ 305.30 పాయింట్లు పతనమయ్యాయి.

**9.28 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

ఈ ఒక్కరోజే బీఎస్‌ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,28,229.09 కోట్లు హరించుకుపోయింది. చివరకు రూ.4,10,23,624.90 కోట్ల వద్ద ఆగింది. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 3.51 శాతం, మిడ్‌క్యాప్ 2.68 శాతం మేర నష్టపోయాయి. ఐటీ, టెక్నాలజీ, మెటల్, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, చమురు-గ్యాస్ షేర్లు 3.31 శాతం నుంచి 2.41 శాతం వరకు నష్టపోయాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది మొదలు బీఎస్‌ఈలో ఇన్వెస్టర్ల సంపద 32 లక్షల కోట్లకుపైగా కరిగిపోయింది.

## పాలకులకు...నాయకులకు... ప్రజా సమస్యలు పట్టవా?

-పాలకులకు కనిపించని ప్రజా సమస్యలు.

-తాగునీటి బోరును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పాలకుల నిర్లక్ష్యమా లేక ఆ వార్డు ప్రజల దౌర్భాగ్యమా.

-26వ వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకున్న సీపీఎం.




ధర్మవరం, : ధర్మవరం పట్టణంలోని 26వ మహాత్మాగాంధీ కాలనీలో శుక్రవారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఆరాతీశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో 25 సం వత్సరాలు క్రితం ఏర్పడిన ఈ వార్డులో ఇప్పటికి ప్రజలకు కనీస మౌలిక సదు పాయాలుకల్పించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వంకానీ అధికారులు కానీ ఈ వార్డు సమస్యలపై దృష్టి సారి%శీ%చలేరు అన్నారు. పదాన సమస్యలు త్రాగునీరు, వీధిదీపాలు డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటివి కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపాలిటీ అధికారులను పలుమార్లు విన్నవించామని స్థానికులు తెలియజేశారు. అధికార పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై కనీసం ఆలోచించలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్రాగునీరు పది రోజులకొకసారి వస్తుందని, వేసవి కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉన్న బోరు మరమ్మత్తులకు గురైందని ఆ బోరును మరమ్మత్తులు చేయించి త్రాగునీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేవీ రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి, నాయకుడు హైదర్ వలీ, ఖాదర్ భాషా పాల్గొన్నారు.


## ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ కార్యక్రమంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కె.పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ లోని కోర్ట్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ జరగాలన్నారు. జిల్లాలో 7760 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 1784 ఫారంఫండ్స్ మంజూరు కావడం జరిగగా, 840 పూర్తి చేయడం జరిగింది. ప్రతి పంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ గ్రౌండ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పశువుల షెడ్లు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా నెలాఖరులోపు పూర్తి చేయాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య డిపిఓ సమత, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# విజయవాడలో రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన దిశా నిర్దేశక సదస్సు




విజయవాడ : భూసంబంధిత పెండింగ్ సమస్యలను మూడునెలల్లోపుగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ (లాండ్స్)శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా తెలిపారు. రాష్ట్రంలోని భూవ్యవస్థాపన విధానాలను బలోపేతం చేయడం, డిజిటల్ భూవ్యవస్థాపనను మెరుగుపరచడం, సమర్థవంతమైన పరిపాలనా విధానాలను అమలు చేయడం లక్ష్యంగా రాష్ట్రస్థాయి భూవ్యవస్థాపన దిశా నిర్దేశక కార్యక్రమం శుక్రవారం విజయవాడ, గవర్నర్‌పేట, సిటీ సివిల్ కోర్టు సమీపంలోని ఫార్మర్స్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించబడింది. జయలక్ష్మి, సిసిఎల్ ఏ ఈ కార్యక్రమానికి కీ నోట్ స్పీకర్‌గా హాజరై ప్రసంగించారు. సిసోడియా మాట్లాడుతూ భూవ్యవస్థాపనకు సంబంధించిన అన్ని రెవెన్యూ కార్యక్రమాలు జాయింట్ కలెక్టర్‌ల నేరుగా పర్యవేక్షణలో ఉంటాయని స్పష్టం చేశారు. డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం కీలకమని, ఏవైనా నిర్లక్ష్యంగా లేదా తప్పుగా నమోదు చేసిన సమాచారం ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. భూవ్యవస్థాపనకు సంబంధించిన చట్టాలు ఇప్పటికే స్పష్టంగా ఉన్నందున రాష్ట్రస్థాయిలో అదనపు స్పష్టత అవసరం లేదని పేర్కొన్నారు. భూవ్యవస్థాపన సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, ఇందుకు డిజిటల్ పాలన, సమర్థవంతమైన విధానాలు, ఖచ్చితమైన భూ రికార్డులు కీలకమని తెలియజేశారు. పబ్లిక్ ట్రస్ట్ పెంచేందుకు పారదర్శకత, ఖచ్చితమైన అమలు విధానం అవసరమని, జాయింట్ కలెక్టర్‌లు అన్ని చర్యలను నేరుగా పర్యవేక్షిస్తారని అన్నారు. జయలక్ష్మి మాట్లాడుతూ భూసంబంధిత ప్రక్రియలను సులభతరం చేయడం, ముఖ్యంగా వెబ్ ల్యాండ్, ఫ్రీహోల్డ్ హౌస్ సైట్లు, హౌస్ సైట్ల కేటాయింపువంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలియజేశారు. ఈ క్రమంలో ఐదుగురు సభ్యులతో కూడిన నాలుగు చిన్న గ్రూపులను ఎంపిక చేసి ఈ విషయాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే వేసిన లేఅవుట్ లలో అదనంగా, ఖాళీ భూమి అందుబాటులో ఉంటే, దాన్ని కొత్త హౌస్ సైట్ల కేటాయింపుకు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అదనపు సిసిఎల్ఏ, సెక్రటరీ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి రిసర్వే, భూ హక్కులు, ఆక్రమణలు, డిజిటల్ భూవ్యవస్థాపన వ్యవస్థలు వంటి కీలక అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సంయుక్త కలెక్టర్స్ అనుమానాలను నివృత్తి చేశారు. జాయింట్ కలెక్టర్‌లు, రెవెన్యూ డివిజనల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# నైపుణ్య సమీకరణ... జ్ఞాన అవగాహనతో... జీవనోపాదుల పెంపుదల ధ్యేయంగా...!

-పరస్పర సహకారంతోనే ఉపాధి అవకాశాలు సాధ్యం..

-కళాశాల ప్రిన్సిపాల్ జేవి. సురేష్ బాబు.

-పాల్గొన్న మంత్రి నియోజకవర్గ హిందూ టైగర్ హరీష్ బాబు.




ధర్మవరం రూరల్ : పరస్పర సహకారంతోనే ఉపాధి అవకాశాలు సాధ్యమవుతాయని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జేవి సురేష్ బాబు, డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లు, కియా పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆధ్వర్యంలో , నైపుణ్య సమీకరణ, జ్ఞాన అవగాహనలతో జీవనోపాధుల పెంపుదల ధేయంగా "సంకల్పం" పేరుతో నేడు జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులకు ఎమర్జింగ్ టెక్నాలజీస్ , ఇండస్ట్రీస్ తో ఏ విధంగా అనుసంధానం అనే అంశాలపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు పలువురు అతిథులు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ తరపున ఇంచార్జ్ హరీష్ బాబు ఆన్లైన్ ద్వారా పార్టిసిపెంట్స్ అందరితో కూడా ఇంట్రాక్ట్ అవ్వడం జరిగింది అని తెలిపారు. వారు జిల్లాలో ఉన్నటువంటి నైపుణ్య అవకాశాలను కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థులపై తీసుకోవలసిన బాధ్యత గురించి , వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో కళాశాల వారి పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు కావలసిన నైపుణ్యం పెంచే ప్రయత్నం లో వారి సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జిల్లా యంత్రాంగం, పరిశ్రమల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. పరిశ్రమలు పేర్కొన్న అంశాలను గుర్తించి ఆ మేరకు మెరుగైన శిక్షణాకార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సత్యసాయి జిల్లా పి డి, డి ఆర్ డి ఎ నరసయ్య మాట్లాడుతూ... జిల్లాలో ఉన్నటువంటి కళాశాలలు, ఇండస్ట్రీలు సంయుక్తంగా పనిచేసే యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మాట్లాడుతూ... జిల్లాలో ఉన్నటువంటి ఇండస్ట్రీ నైసర్గిక స్వరూపం ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి, వాటిని యువతి యువకులు సద్వినియోగపరుచుకునేలా చూడాలని కళాశాల ప్రిన్సిపల్స్ కి తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ మాట్లాడుతూ... జిల్లాలో జరిగే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంల గురించి, కళాశాల ప్రిన్సిపల్ అందరూ కూడాను వారి కళాశాలలో ఉన్న కోర్సుల ఆధారంగా ఇండస్ట్రీ కనెక్ట్ చేసి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాల కూడా ఇండస్ట్రీతో ఎం ఓ యు చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈరోజు జరిగే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ ప్రోగ్రాంకి రిసోర్స్ పర్సన్ అయినటువంటి టి శ్రీనివాసులు పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుత సమాజంలో విద్యార్థులపై ఉపాధ్యాయుల పాత్ర ఎంతగా ఉంటుందో, ప్రస్తుత జనరేషన్ కి అనుగుణంగా, ప్రస్తుత టెక్నాలజీని ఉపయోగించుకుని, జిల్లా అధికారుల సహకారంతో, విద్యార్థులందరి భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా అందరూ కూడా తగిన చర్యలు తీసుకుని , వారి భావితరాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జె. వి సురేష్ బాబు మాట్లాడుతూ... ఈ వర్క్ షాప్ కండక్ట్ చేయడానికి సహకరించిన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కియా పరిశ్రమ ప్రతినిధి పాల్గొని వారి పరిశ్రమ లకు కావలిసిన నైపుణ్యాలపై వారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియ చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం హాజరైన వారికి సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం, ఎన్డీఏ కార్యాలయ, మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు,పలు ఇండస్ట్రీల ప్రతినిధులు, మానవ వనరులు ఎగ్జిక్యూటివ్ లు వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, వివిధ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్, జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పొరపాట్లు జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి


వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : చిన్నచిన్న పొరపాట్లు కూడా జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి 10వ తరగతి పరీక్షలు, హౌసింగ్, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, హెల్త్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఎల్డిఓలు, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, హౌసింగ్ ఏఈలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో నియమించిన సూపర్వైజర్లు, ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. పరీక్ష కేంద్రంలో నియమించిన అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలని, 144 సెక్షన్ ను పరీక్ష కేంద్రాల వద్ద అమలు చేయాలని, దానిని తనిఖీ చేయాలని, కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయ వేళలకి ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీరు, సరిపడేలా కుర్చీలు, లైటింగ్, ఫ్యాన్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం ఇన్చార్జి ఇందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేసేలా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బాధ్యతగల హెడ్మాస్టర్ లను నియమించాలన్నారు. హౌసింగ్ కి సంబంధించి వెనుకబడిన తరగతుల గృహ నిర్మాణం లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం గురించి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి నియోజకవర్గ స్థాయిలో హౌసింగ్ పై సమీక్ష నిర్వహించాలని, ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. హెల్త్ కి సంబంధించి పీఎం జన ఆరోగ్య యోజనలో పురగతి తీసుకొచ్చేందుకు పట్టణ, మండల ప్రాంతాల్లో సమీక్ష నిర్వహించాలన్నారు. వెక్టార్ కంట్రోల్ హైజనిక్ యాప్, తదితర అంశాల్లో పెండింగ్ పూర్తి చేయాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి బయోమెట్రిక్ అటెండెన్స్ సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు 100 శాతం నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పి4 సర్వే 74 పెండింగ్ ఉందని, తక్షణమే పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ రిపోర్ట్స్, మిస్సింగ్ సిటిజన్స్ ఇన్ హౌస్ హోల్డ్, నాన్ రెసిడెన్స్ ఆఫ్ ఏపీ, చిల్డ్రన్ విథౌట్ ఆధార్, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, తదితర అంశాలపై పెండింగ్ ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడివోలు వారి పరిధిలో ఫారంఫండ్స్ పనులను ప్రారంభించాలని, ఇందులో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఫారంఫండ్స్, రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ సిటిజన్స్ ఫీడ్బ్యాక్ సంబంధించి సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకు వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. జిల్లాలో 27,696 పీజీఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారం చేయడం జరిగిందని, వాటికి సంబంధించి పెండింగ్ ఉన్న సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ ని చేపట్టాలన్నారు. ఆయా మండలాల ఎంపీడీవోలు వచ్చే 24 గంటల్లో పిజిఆర్ఎస్ సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వ్యక్తిగతంగా ఫీడ్ బ్యాక్ సేకరించాలన్నారు. మండల/ పట్టణాల పరిధిలో ఫీడ్బ్యాక్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, డీఈవో ప్రసాద్ బాబు, హౌసింగ్ పిడి శైలజ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయ సేనాపతి

## చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘళ్లుఘళ్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

### దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

### భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహనికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో తడిసి ముద్దయ్యింది. సహజంగా స్త్రీలందరూ తీవ్రంగా దుఃఖిస్తున్నారు కానీ కాస్త ఎక్కువగా ఏడ్చింది మాత్రం నారాంబతోపాటు రుద్రమదేవుడు! వెక్కివెక్కి ఏడ్చిన ఏకైక మగాడు!! కానీ, మరి కొన్నిరోజులలో ఓ వార్త రాజధానిలో పుట్టి పెద్దలను భయవిహ్వలులను చేసింది. గణపతిదేవుని పెద్ద కుమారుడు.. యువరాజు రుద్రమదేవుడు ఆడమగ కానీ నపుంసకుడు!!

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు

మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

### దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

### నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

### మలబద్ధకం



ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

### ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

### ఒంటి నొప్పులు..

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# ప్రేమంటే ఏమిటంటే



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ డేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్టులు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మెడికల్ కాలేజ్‌కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

### తొలి రోజుల్లో..

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్‌మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది. మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

### కెమికల్ గడబిడ ..

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్‌లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫినెప్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.

### ఏడు రంగుల వాన

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్‌లా కాకుండా, మోటివేషన్‌లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

# అమ్మగార్లు.. అయ్యగార్లు

రమాయణం



మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!" అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com